గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి M.G. ప్రియదర్శిని

M.A.C.M.A.నెం. 4015/2014 & 4277/2014

ఉమ్మడి తీర్పు:

చైర్మన్, మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్–కమ్–అడిషనల్ చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్ట్స్, హైదరాబాద్ (క్లుప్తంగా, 'ట్రిబ్యునల్'), తేదీ 07.04.2014 నాడు O.P.No.2887/2011ను పాక్షికంగా అనుమతిస్తూ, హక్కుదారునికి అనుకూలంగా మొత్తం రూ.19,02,140/- నష్టపరిహారాన్ని మంజూరు చేసెను. అట్టి పరిహార మొత్తమును పెంచాలని కోరుతూ హక్కుదారుడు MACMA No.4015/2014ను దాఖలు చేసెను మరియు నష్టపరిహార పరిమాణము అధికముగా ఉందని సవాల్ చేస్తూ, ప్రతివాది నెం.2 అయిన భీమా కంపెనీ – M/s. రాయల్ సుందరం అలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ట్రిబ్యూనల్ లో MACMA No.4277/2015ను దాఖలు చేసెను.

2. సౌలభ్యం కోసం, కక్షిదారులను ట్రిబ్యూనల్ లో వరుస క్రమములో ఉంచారు.

3. తేదీ 01.12.2011 నాడు జరిగిన మోటారు వాహన ప్రమాదములో తనకు జరిగిన గాయాలకు రూ.30,00,000/- నష్ట పరిహారాన్ని కోరుతూ, మోటారు వాహనాల చట్టములోని సెక్షన్ 166 కింద హక్కుదారుడు పిటిషన్ దాఖలు చేసె . తేదీ 01.12.2011 నాడు సుమారు 13:45 గంటలకు, హక్కుదారుడు తన మోటారు సైకిల్ పై హైటెక్ సిటీ వైపు వెళుతూ, హైటెక్ సిటీ యొక్క రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ చేరుకోగానే, నేరముకు సంబంధించిన కారు నెం. AP 37 BD 4116 గల కారు, ప్రతివాది నెం.1 కు చెందినదియూ ప్రతివాది No.2 కంపెనీలో బీమా చేయబడినదియూ, కారును నడుపుతున్న డ్రైవర్ యొక్క అధిక వేగము, నిర్లక్ష్యము కారణంగా, హక్కుదారుని మోటా సైకి ను ఢీకొట్టెను, ఫలితంగా హక్కుదారుడు కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదము జరిగిన వెంటనే, హక్కుదారుడిని అనుపమ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి అతనిని సన్ షైన్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ అతను రూ. 5,00,000/- ఖర్చు చేసి, తన వెన్నుముక్కకు ఆపరేషన్ చేయించుకున్నాడు. మరియు వెన్నుముకపై గాయము అయినందున, హక్కుదారుడు ఏ పనీ చేయలేకపోతున్నాడని, మంచానికి పరిమితం అయి ఉన్నాడని, అందువల్ల, అతను రూ.30,00,000/- నష్ట పరిహారాన్ని కోరుతూ పిటిషన్ వేశాడని పేర్కొనెను.

4. క్లెయిమ్-పిటిషన్ ను పరిగణిస్తూ, ఇన్సూరెన్స్ కంపెనీ దాఖలు చేసిన కౌంటర్ మరియు రికార్డు చేయబడిన మౌఖిక మరియు డాక్యుమెంటరీ సాక్ష్యమును పరిశీలించిన ట్రిబ్యునల్, కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్లనే ప్రమాదము జరిగిందని నిర్ధారణకు వచ్చి, ప్రతివాదులు Nos.1 మరియు 2, హక్కుదారునకు సంవత్సరానికి 7.5 % వడ్డీతో సహా రూ. 19,02,140/- నష్ట పరిహారముగా చెల్లించాలని అవార్డును జారీ చేసెను. అట్టి ఉత్తర్వు వలన బాధపడిన ఇన్సూరెన్స్ కంపెనీ మరియు హక్కుదారుడు కూడా ప్రస్తుత అప్పీళ్ళు దాఖలు చేసెను.

5. ఇరు వైపుల వాదనలు విన్నాము మరియు రికార్డులో గల మెటీరీయల్ ను పరిశీలించాను.

6. అప్పీలుదారు, హక్కుదారుని తరపున హాజరైన న్యాయవాది తన వాదనలో ఇట్లు పేర్కొనిరి: హక్కుదారుడు తీవ్రమైన గాయాలకు లోనైనాడు అనగా 1) వెన్నెముక్క విరిగినది (ట్రమాటిక్ పారాప్లీజియా) D-12 ఒత్తిడి ద్వారా వంకరగా అయిన వెన్నెముక ii) ఇతర గాయాలతో పాటు విరిగిన కార్డ్ ఎడిమా మరియు ప్రోక్సిమల్ టిబియా. హక్కుదారుడు వెన్నెముక్కకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు; అతను తదుపరి చికిత్స తీసుకున్నాడని; సుదీర్ఘ ఫిజియోథెరపీ; వెన్నెముకకు గాయం అయినందున అది విరిగిన కారణము వలన అతడు మంచానికే పరిమితము కాబడెను; అతని అవయవాలు పనిచేయలేదు; అతని కదలికలు పరిమితం చేయబడ్డాయి మరియు ఇంకనూ చికిత్స జరుగుతుంది. తేదీ 01.12.2011 నాడు సన్షైన్ ఆసుపత్రిలో జరిగిన శస్త్ర చికిత్స తరువాత, అతన్ని మళ్లీ 27.12.2011 నాడు రవి హెలియోస్ ఆసుపత్రిలో చేర్పించి, తేదీ 22.03.2012 నాడు మాత్రమే డిశ్చార్జ్ చేసినట్లు వాదించబడింది. ఆ తరువాత కూడా, తేదీ 03.10.2012 నాడు అతన్ని మళ్లీ ఉదయ్ క్లినిక్ లో చేర్చారు మరియు తేదీ 04.10.2012న డిశ్చార్జ్ చేశారు. హక్కుదారుడు పోస్ట్ ట్రమాటిక్ పారా పక్షవాతంతో బాధపడుతున్నాడని, అనగా దిగువ అవయవాలలో బలహీనత వలన 50 శాతం శాశ్వత వైకల్యంతో బాధపడుతున్నాడని, గాంధీ వైద్యశాల అసోసియేట్ ప్రొఫెసర్ అయిన PW.5, పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి హక్కుదారుడు పూర్తిగా మంచానికి పరిమితమైనందున క్రియాత్మక వైకల్యం 100% ఉన్నదని పేర్కొనెను. ట్రిబ్యూనల్ హక్కుదారుని నెలవారీ ఆదాయాన్ని రూ.10,000/- గా తీసుకున్నప్పటికీ, స్థిరపరచబడిన ఆదాయానికి భవిష్యత్ అవకాశాలను జోడించలేదనీ మరియు హక్కుదారు పూర్తిగా మంచానికి పరిమితమైనందున, భవిష్యత్ అవకాశాలను జోడించి, ట్రిబ్యునల్ నష్టపరిహారాన్ని ఇవ్వాల్సి ఉందని పేర్కొనెను. హక్కుదారుని వెన్నెముక్క విరిగినందున, ఆ బాధతో మంచానికే పరిమితమైనందున అదనపు పోషణ కొరకు రూ.2,000/-; ఆస్పత్రికి వెళ్ళుటకు రూ. 1500/-; భవిష్యత్తులోని వైద్య ఖర్చుల

కొరకు రూ.25,700/- మంజూరు చేయబడినవి. కానీ, అది అతి తక్కువ మొత్తముగా ఉన్నందున అట్టి మొత్తమును పెంచాలని వాదించారు. ఫిజియోథెరపీ ఖర్చులు, చికిత్స సమయంలో ఆదాయ నష్టం, అతని జీవితంలో సౌకర్యాలు కోల్పోయినందున జరిగిన నష్టం, అతనికి సహాయము చేసేవారికి చెల్లించవలసిన డబ్బులు, మరియు అతడు పడిన బాధ, కలిగిన నొప్పి కోసం డబ్బును మంజూరు చేయనందున ట్రిబ్యునల్ ను సమర్ధించలేమని చివరగా వాదించెను. అందువల్ల, ట్రిబ్యునల్ మంజూరు చేసిన నష్ట పరిహారాన్ని పెంచలెనని న్యాయవాది కోరారు.

7. మరోవైపు, బీమా సంస్థ తరపున హాజరైన న్యాయవాది, తన వాదనలో హక్కుదారుడు ఇప్పటికే మెడి-క్లెయిమ్ పాలసీ కింద రూ. 90,000/- అందుకున్నాడనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, చికిత్స మరియు ఔషధాల కోసం, రూ.5,00,000/- లను ట్రిబ్యూనల్ పొరపాటుగా మంజూరు చేసెనని, కాబట్టి హక్కుదారునికి, చట్టము కింద చికిత్స/వైద్య ఖర్చుల కోసం నష్ట పరిహారము కోరుటకు హక్కు లేదని, అది రెండు విధాలా లాభమును పొందినట్లు తప్ప మరొకటి కాదు అని వాదించెను.

8. ప్రమాదము జరిగిన విధానమును బట్టి, డ్రైవర్ కారును అతి దుడుకుగానూ, నిర్లక్ష్యముగానూ నడపడం వల్ల ప్రమాదం జరిగిందా అనే దానిపై ట్రిబ్యునల్ అంశము నంబర్ 1 ను రూపొందించింది, PW.1 యొక్క సాక్ష్యమును మరియు EXs.A1 & A2 లను పరిగణించి, ప్రమాదము దుడుకుగానూ, నిర్లక్ష్యముగానూ డ్రైవర్ కారు నడుపుట వలననే సంభవించినదని ట్రిబ్యూనల్ స్పష్టంగా గమనించింది మరియు అందువలన అంశమును హక్కుదారునికి అనుకూలముగానూ, ప్రతివాదులకు వ్యతిరేకముగానూ సమాధానం ఇచ్చింది, కాబట్టి ఈ విషయములో ఈ కోర్టు వారి జోక్యము అవసరము లేదు.

9. నష్టపరిహార పరిమాణానికి సంబంధించినంత వరకు, Ex.A.3, గాయం సర్టిఫికేట్ ను గమనిస్తే, హక్కుదారుడికి ప్రాక్సీమల్ టిబియా ఫ్రాక్చర్ మరియు కుడి మెడ ఫిబులా ఫ్రాక్చర్ జరిగినవి, అట్టి గాయములు తీవ్రమైనవి. Ex.A.4, సన్ షైన్ హాస్పిటల్ వారు జారీ చేసిన డిశ్చార్జ్ సారాంశం ప్రకారము హక్కుదారుడు ఆ ఆసుపత్రిలో తేదీ 01.12.2011 నాడు చేరిక చేయబడి, అతనికి శస్త్ర చికిత్స జరిగి, తేదీ 10.12.2011 నాడు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయబడెను. అదే విధముగా, Ex.A.5, రవి హెలియోస్ హాస్పిటల్ జారీ చేసిన డిశ్చార్జ్ సారాంశం దాని ప్రకారము తేదీ 27.12.2011 నాడు అతడు ఆ ఆసుపత్రిలో చేరి, తేదీ 22.03.2012 నాడు డిశ్చార్జ్ అయ్యారని చూపిస్తుంది. మరియు అతడు ఎడమ వైపున గల దిగువ అవయవానికి కండరాల

ఉద్దీపన కోసం నిరంతర ఫిజియోథెరపీ తీసుకున్నాడని రికార్డులో ఉంది. Exs.A.6 మరియు A.7, డిశ్చార్జ్ సారాంశాలు, హక్కుదారు తదుపరి చికిత్స తీసుకున్నారని వెల్లడించెను.

10. హక్కుదారుడు తీసుకున్న చికిత్స గూర్చి, సన్ షైన్ ఆస్పత్రిలోని న్యూరో సర్జన్ –PW.2, ఈ విధముగా తెలియచేసిరి: హక్కుదారు వెన్నెముకకు D.12 కంప్రెషన్ ఫ్రాక్చర్ తో మరియు వెన్నెముక వాపుతో బాధపడుతున్నాడని మరియు వెన్నెముక గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్నాడని వెల్లడి చేసెను. గాయాల కారణంగా, హక్కుదారుడు నడిచేస్థితిలో లేడని, రెండు కాళ్ళపై బరువును భరించే స్థితిలో లేడని అతడు తన సాధారణ విధులను కూడా నిర్వర్తించలేడని PW.2 యొక్క నిర్దిష్టమైన సాక్ష్యము మరియు అతడు EXs. A.3, A. 4, A. 8, A. 9, A. 16 మరియు A. 24 వారి ఆసుపత్రి నుండి జారీ చేయబడెనని పేర్కొనెను. రవి హెలియోస్ హాస్పిటల్ లోని ఫిజియోథెరపిస్ట్ PW.4, హక్కుదారుడు తన వద్ద కండరాల ఉద్దీపన కోసం ఫిజియోథెరపీ తీసుకుంటున్నాడని పేర్కొనెను. మరియు అతడు ఫిజియోథెరపీ తీసుకుంటున్నప్పటికీ, అతని దిగువ అవయవాలు పని చేయకపోవుటచే, అతడు నిలబడలేకపోయెననీ, నడవలేకపోయేనని కూడా తెలిపెను. గాంధీ మెడికల్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ PW.5, హక్కుదారుడు 50% శాశ్వత వైకల్యానికి గురయ్యాడని, హక్కుదారుడి వైకల్యాన్ని 50% అంచనా వేయడంలో సమర్థుడైన మెడికల్ బోర్డు జారీ చేసిన Ex.A.20, వైకల్య ధృవీకరణ పత్రాన్ని ధృవీకరించినట్లు పేర్కొన్నారు. పైన తెలిపిన సాక్ష్యాధారమును బట్టి, నిరంతర చికిత్స మరియు ఫిజియోథెరపీ ఉన్నప్పటికీ, అతడు నడవలేక పోతున్నాడనీ, కదలలేకపోతున్నాడనీ మరియు మంచం మీద పడి ఉన్నాడని స్పష్టమవుతుంది. ఈ సందర్భంలో, మెడికల్ బోర్డు హక్కుదారుని వైకల్యాన్ని 50% శాతంగా అంచనా వేసినప్పటికీ, ఈ కోర్టు క్రియాత్మక వైకల్యాన్ని 75% శాతంగా నిర్ణయించడాన్ని మొగ్గు చూపింది.

11. ఆదాయం పరంగా చూస్తే, Ex.A.20 ద్వారా, హక్కుదారుడికి 38 సంవత్సరాల వయసున్నది. అతడు చెప్పిన ప్రకారం M/s. మెటామాక్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ లో ఉద్యోగిగా పనిచేస్తూ నెలకు రూ.11,500/- ఆదాయం పొందుతున్నాడు. అతను మెటామాక్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ వారు జారీ చేసిన Ex.A.18, పే స్లిప్స్ మరియు Ex.A.19, నియామకము ఉత్తర్వును దాఖలు చేసినప్పటికీ, దానితో అనుసంధానించబడిన ఏదీ పరిశీలించబడనందున, ట్రిబ్యునల్ హక్కుదారుని నెలవారీ జీతమును రూ.10,000/- గా నిర్ణయించింది.

12. భవిష్యత్ అవకాశాలకు సంబంధించినంతవరకు, ఇటీవల, సిద్రమ్ వర్సెస్ ద డివిజనల్ మేనేజర్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (సివిల్ అప్పీల్ నంబర్ 8510/2022, తేది 16.11.2022) కేసులో సర్వోన్నత న్యాయస్థానము ఈ క్రింది విధంగా పేర్కొంది:

> *"31. వాహన ప్రమాదం ఫలితంగా శాశ్వత వైకల్యం సంభవించిన సందర్భాలలో కూడా, హక్కుదారుడు భవిష్యత్తులో ఆదాయ నష్టానికి పరిహారంతో పాటు, భవిష్యత్ అవకాశాల కోసం కూడా పైకమును కోరవచ్చును అనేది ఇప్పుడు బాగా స్థిరపడిన శాసనము. వివిధ ట్రిబ్యునల్ యొక్క పలు ఉత్తర్వులను మేము చూచితిమి. శాశ్వత అంగవైకల్యానికి దారితీసే తీవ్రమైన గాయాలతో కూడిన ప్రమాద కేసులలో భవిష్యత్తు అవకాశాలకు నష్టపరిహారం పొందే అర్హత హక్కు హక్కుదారుకు లేదనే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని వివిధ ట్రిబ్యునళ్లు మరియు దురదృష్టవశాత్తూ వివిధ హైకోర్టులు ధృవీకరించిన అనేక ఉత్తర్వులను మేము చూశాము. ఇది చట్టం యొక్క సరైన స్థానం కాదు. శాశ్వత అంగవైకల్యానికి దారితీసే తీవ్రమైన గాయాలతో కూడిన ప్రమాద కేసులలో భవిష్యత్తు అవకాశాలకు పరిహారం ఇచ్చే అవకాశాన్ని మినహాయించడం సమర్థనీయం కాదు. ఇటువంటి సంకుచిత పఠనం అహేతుకమైనది ఎందుకంటే ఇది ప్రమాద కేసులలో జీవించి ఉన్న బాధితుడు జీవితంలో మరింత పురోగతి చెందే అవకాశాన్ని పూర్తిగా తిరస్కరిస్తుంది – మరియు బాధితుడు మరణిస్తే, భవిష్యత్తులో అటువంటి అవకాశాలను అంగీకరిస్తుంది.*

(ప్రాధాన్యత జోడించబడింది)

13. పైన పేర్కొన్న నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని, అప్పీలుదారుకు భవిష్యత్ అవకాశాలకు అర్హత ఉంది. ప్రమాదము జరిగిన సమయంలో అప్పీలుదారుడి వయస్సు 38 సంవత్సరాలు కాబట్టి, **నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ ప్రణయ్ సేథి మరియు ఇతరులు**(**2017 ACJ 2700**) కేసులో సర్వోన్నత న్యాయస్థానము తీర్పును అనుసరించి, అతనికి 40% శాతం భవిష్యత్ అవకాశాలకు అర్హత ఉంది.

14. అందువల్ల, 40 % భవిష్యత్ అవకాశాలను జోడించడం ద్వారా, అప్పీలుదారు యొక్క నెలవారీ ఆదాయం రూ.14,000/- (రూ.10,000/- + రూ.4,000/-) గా గణించవచ్చును. **సరళా వర్మ వర్సెస్ ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్** (**2009 ACJ 1298**) కేసులోని తీర్పును దృష్టిలో ఉంచుకుని, ఆదాయ నష్టాన్ని లెక్కించడానికి తగిన గుణకం '15' గా ఉంటుంది. అందువల్ల, వైకల్యం కారణంగా ఆదాయ నష్టం రూ.14,000/- x 12 x 15 x 75/100 = రూ.18,90,000/- గా వస్తుంది. అయితే, వైద్య ఖర్చుల కోసం ట్రిబ్యునల్ మంజూరు చేసిన పైకము గూర్చి జోక్యం చేసుకోదు. హక్కుదారుడి తరపు న్యాయవాది సరిగ్గా ఎత్తి చూపినట్లుగా, హక్కుదారుడు వెన్నుముక ఫ్రాక్చర్ తో బాధపడుతున్నాడనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, వివిధ ఆసుపత్రులలో

గణనీయమైన కాలం వెంట వెంటనే చికిత్సను తీసుకున్నాడు, మంచానికే పరిమితం చేయబడెనని, రవాణా ఛార్జీల క్రింద ఇవ్వబడిన మొత్తము; అదనపు పోషణ; భవిష్యత్ వైద్య ఖర్చుల కింద ఇవ్వబడిన మొత్తము చాలా తక్కువగా ఉన్నదనీ, వాటిని పెంచాల్సిన అవసరం ఉందనీ, పేర్కొనెను. హక్కుదారుని తరపు న్యాయవాది సరిగ్గా ఎత్తిచూపినట్లుగా, అదే విధముగా, అలాగే గాయాల స్వభావం మరియు చికిత్స యొక్క వ్యవధిని పరిగణనలోకి తీసుకుంటే, నొప్పి మరియు బాధ; సహాయకునికి వెచ్చించే ఖర్చులు, ఫిజియోథెరపీ ఖర్చులు; చికిత్స సమయంలో నష్టపోయిన ఆదాయము మరియు జీవిత సౌకర్యాల నష్టం కింద రావలసిన మొత్తము తిరస్కరించుట వలన ట్రిబ్యునల్ సరిగా వ్యవహరించలేదు. అందువల్ల, వైద్య సాక్ష్యమును, గాయాల స్వభావం మరియు చికిత్స యొక్క వ్యవధిని పరిగణనలోనికి తీసుకొని, ఈ కోర్టు క్రింది విధముగా పైకమును పెంచుటకు నిర్ణయించినది :-

| క్రమ సంఖ్య | హక్కును ఈ శీర్షిక కింద కోరెను | ట్రిబ్యునల్ మంజూరు చేసిన మొత్తం | ఈ కోర్టు ఇప్పుడు మంజూరు చేసిన/పెంచిన మొత్తం |
|---|---|---|---|
| 1. | ఆసుపత్రులకు రవాణా | 1,500/- | 25,000/- |
| 2. | వైద్య ఖర్చులు | 4,32,940/- | 4,32,940/- |
| 3. | అదనపు పోషణ | 2,000/- | 20,000/- |
| 4. | నొప్పి మరియు బాధ | --- | 40,000/- |
| 5. | అటెండెంట్ ఖర్చులు | --- | 25,000/- |
| 6. | భవిష్యత్ వైద్య ఖర్చులు | 25,700/- | 50,000/- |
| 7. | ఫిజియోథెరపీ ఖర్చు | --- | 30,000/- |
| 8 | చికిత్స సమయంలో ఆదాయ నష్టం | --- | 1,00,000/- |
| 9 | జీవన సౌకర్యాల నష్టము | --- | 1,00,000/- |

| | | | |
|---|---|---|---|
| 10 | భవిష్యత్ ఆదాయ నష్టం | 14,40,000/- | 18,90,000/- |
| | మొత్తం | 19,02,140/- | 27,12,940/- |

15. మేడి-క్లెయిమ్ పాలసీ కింద చికిత్స/ఔషధాల ఖర్చుల కోసం హక్కుదారునికి ఇప్పటికే రూ.90,000/- తిరిగి చెల్లించబడినందున, ఆ మొత్తాన్ని నష్ట పరిహార మొత్తం నుండి తీసివేయవలసి ఉంటుందని, బీమా కంపెనీ తరపున హాజరైన న్యాయవాది వాదించెను. స్వతంత్ర బీమా ఒప్పందం కింద ఖర్చులను తిరిగి చెల్లించుట చట్టబద్ధమైన బాధ్యత పై ఎటువంటి ప్రభావమును చూపదని, ఈ వాదనలో ఎటువంటి బలం లేదని ఈ కోర్టు అభిప్రాయము. అంతేకాకుండా, దరఖాస్తుదారు ఆ బీమాను కొనుగోలు చేసినందుకు ప్రీమియం చెల్లించారు. అందువల్ల, అట్టి ఒప్పందం నుండి వచ్చే ప్రయోజనమును, చట్టము కింద చెల్లించవలసిన నష్ట పరిహారానికి వ్యతిరేకంగా సర్దుబాటు చేయబడదు. **రాయల్ సుందరం అలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ అజిత్ చద్రకాంత్ రాక్వి మరియు ఇతరులు** (2020 ACJ 691) కేసులో బొంబాయి హైకోర్టు ఇటీవల రెట్టింపు లాభము అంశము గూర్చి జారీ చేసిన తీర్పులో **హెలెన్ సి. రెబెల్లో వర్సెస్ మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ మరియు ఇంకొకరు(1999 ACJ 10 (SC))** కేసులో సర్వోన్నత న్యాయస్థానము వారి తీర్మానము ఆధారంగా అదే విధముగా తీర్పునిచ్చిరి. ఈ చట్టము కింద వచ్చే కార్యకలాపాల స్వభావం సంబంధితమైనదని, మోటారు ప్రమాదానికి సంబంధించి, గాయపడిన వారు నష్టపరిహారం కోసం దాఖలు చేసిన క్లెయిమ్ పిటిషన్ అనేది సాంప్రదాయ కోణంలో దావా లేదా వ్యతిరేకత గానీ కాదని కోర్టు అభిప్రాయపడింది. అందువల్ల, స్వతంత్ర మరియు అనుసంధానించబడని బీమా ఒప్పందం నుండి వచ్చే ప్రయోజనాలను ట్రిబ్యునల్ పరిగణించదు, ఎందుకంటే, ఇది ఒప్పందంలో పాతుకుపోయిన వైవిధ్య విషయాలతో ముడిపడి ఉంటుంది.

16. ఫలితంగా, హక్కుదారుడు దాఖలు చేసిన M.A.C.M.A. No. 4015/2014 ను పాక్షికంగా అనుమతిస్తూ, ట్రిబ్యునల్ మంజూరు చేసిన రూ.19,02,140/- నష్ట పరిహారమును రూ.27,12,940/-కు పెంచడానికి అనుమతించబడింది మరియు అట్టి నష్టపరిహారమును ప్రతివాదులు సంయుక్తంగా మరియు వేరు వేరుగా చెల్లించవలెనని ఆదేశించిరి. ఫలితంగా, M.A.C.M.A. నెం.4277/2014 కొట్టివేయబడింది. అట్లు పెరిగిన నష్టపరిహారం మొత్తంపై

O.P. దాఖలు చేసిన తేదీ నుండి నష్టపరిహారం వసూలు చేసిన తేదీ వరకు సంవత్సరానికి 7.5 % వడ్డీ ఉంటుంది. ఈ ఉత్తర్వు యొక్క కాపీని స్వీకరించిన తేదీ నుండి రెండు నెలల వ్యవధిలోపు మొత్తాన్ని జమ చేయాలని ప్రతివాది No.2ను ఆదేశించడమైనది. అటువంటి జమ చేయబడిన మొత్తమును తీసుకునే హక్కు, హక్కుదారునికి ఉంటుంది. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే, అవి కూడా మూసివేయబడును.

_________________

న్యాయమూర్తి M.G. ప్రియదర్శిని

05.01.2023.